కర్నూలు | నంద్యాల
వార్త
10 మే 2025 శనివారం పేజీలు 4

# ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారస్థులు సహకరించాలి



**కర్నూలు మున్సిపల్, మే 9, ప్రభాతవార్తః**

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారులందరు సహకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు కోరారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెడింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఐడికార్డులు వెడ్డింగ్‌సర్టిఫికెట్లు అందజేసే ందుకు చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీ, సీ క్యాంపు బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో సుమారు 100మంది వ్యాపారం చేసుకునేవిధంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెడ్డింగ్ కమిటీ ఈప్రదేశాలను క్షేత్రస్తాయిలో పరిశీలించి తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈనెల 12 నుండి వీధి వ్యాపారుల రీసర్వే ప్రారంభం అవుతుందని, వీధి వ్యాపారుల వద్దకు సచివాలయ సిబ్బందివచ్చినప్పుడు వాస్తవాలు ఇచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వెడ్డింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పరమేష్, టిపిఆర్వో వెంకటలక్ష్మీ, ప్రజారోగ్యధికారి డా. విశ్వేశ్వర్‌రెడ్డి, సిటప్లానర్ ప్రదిప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మకరలింగం పునఃప్రతిష్ట కార్యక్రమం



**ఉయ్యాలవాడ, మే 9, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండల పరిధిలో గల గోవిందపల్లె గ్రామంలో అతిప్రాచీనమైన ఉమామహేశ్వరస్వామి దేవాలయం ఉండడం అందరికి తెలిసిన విషయమే. కానీ కాలనుగుణంగా దేవస్థానం శిథిలావస్థకు చేరడం వల్ల దానిని జీర్ణోద్దరణ చేయాలన్న సంకల్పంతో గ్రామ ప్రజలు పెద్దల సహాయంతో శోభాయమానంగా తీర్చిదిద్దడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ రావడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవిందపల్లె గ్రామంలో వెలసిన ఉమా మహేశ్వరస్వామి ఆలయం అతి పురాతనమైంది అది శిధిలావస్థకు చేరవడంతో గ్రామంలోని ప్రజలందరు కలిసి అన్నదమ్ముల్లా గుడిని మళ్లి అందంగా కట్టించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆళ్లగడ్డలో నియోజకవర్గంలో ప్రజలందరు ఎప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని న్ని ప్రార్థిస్తున్న న్నట్లు ఆమె తెలిపారు. గుడిప్రతిష్ట చూడడానికి వేలాది మంది వచ్చారు. ఇక్కడ ఎద్దుల పందెములు, చెక్క భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఎద్దుల పందెంలో గెలిచిన అభ్యరు ్థలకు ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఇక్కడికి వచ్చిన వేలాది మంది భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బోరెడ్డి నరసిరెడ్డి, దస్తగిరిరెడ్డి, శేఖర్‌రెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# గుప్పుమంటున్న.. గుడుంబా..!

- తండాల నుంచి పట్టణాల వరకు జోరుగా రవాణా
- మామూలు మత్తులో సిబ్బంది

ఇందుగలదు అందువలదు అనే సందేహం వలదు ఎందేందుచూసినా అందందే గలదు సారా. ఆలూరు మండలంలో పల్లెల్లో, మారుమూలతండాల్లో మళ్లీ నాటుసారా గుప్పుమంటున్నది. కొన్ని సంవత్సరాలు సందిగ్దంగా ఉన్న సారామహమ్మారి తయారీ మళ్లీ పుంజుకుంది. మండలంలో నాటుసారాతయారీదారులు గుట్టుచప్పుడు కాకుండ తయారుచేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా నిర్వహిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో నాటుసారా వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. నాటుసారాను నిరోధించాల్సిన ఎక్సైజ్ అధికారులు గుడుంబనియంత్రణ మూలాలపై దృష్టి పెట్టకుండ అడఫాదడఫా దాడులు చేస్తూమామూళ్ల మత్తులో జోగుతూ అమ్మకం దార్లకు అండగా నిలుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతూ నాటుసారాతయారీకేంద్రాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గతంలో నాటుసారా తయారీచేసే వారికి రాష్ట్రప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలుపథకాలను అమలుచేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెలో, తండాలో జోరుగా వ్యాపారాలు సాగిస్తున్నారు.



**ఆలూరు రూరల్, మే 8, ప్రభాతవార్త**

గుడుంబా కేవలం పల్లెలకు పరిమితం కాకుండ పట్టణాలకు సైతం పాకుతుంది. ఆలూరు మండలంలో నాటుసారా తయారీ జోరుఅందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో పేదమధ్యతరగతి వర్గాలకు చెందిన వారు, కూలీ నాలీ చేసుకునే వారు తక్కువ ధరలో లభించే నాటుసారా (గుడుంబా)వైపు మళ్లుతున్నారు. దీంతో పల్లెలతో పాటు సారాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలో వివిధ ప్రాంతాల్లో నాటుసారా విచ్చలవిడిగా ఉంది. గుట్టుచప్పుడు కాకుండ ప్లాస్టిక్ కవర్లలో ఉంచి రవాణా చేస్తున్నారు. ఆలూరు మండలంలోని అరికెర, అరికేరతండా, నెరినికె. నెరినికెతండా, కొత్తపేట గుడుంబా తయారీ కేంద్రాలు వెలిసినట్లు తెలుస్తుంది. చేర్చాల్సి న చోటికి ద్విచక్రవాహనాలపై సరఫరా చేస్తున్నారు. సారా తయారీని వృత్తిగా మార్చుకుని పెద్దఎత్తున తయారీచేసి అక్రమ ంగా తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో రాష్ట్రప్రభుత్వం తయారీకి అడ్డుకట్టవేయడానికి బెల్లం సరఫరాను నిషేధించింది. నాటుసారా అక్రమరవాణాకు అలవాటుపడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆలూరు మండలంలో తిరిగి సారా గుప్పుమంటున్నది. కొందరు తమ కోసం విప్పువతో మేలురకం సారా తయారీ చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పువతో పాటు బెల్లం, కుళ్లిన పండ్లు ఇతర మత్తుపదార్థాలలతో గుడుంబా తయారుచేసి దందా సాగిస్తున్నారు.

**మందుబాబులు-నాటుసారావైపు:** మద్యంధరలు అధికంగా ఉండటంతో పేదమధ్యతరగతివర్గాలకు చెందిన కొందరు మత్తుకోసం నాటుసారాకు అలవాటుపడుతున్నట్లు తెలుస్తుంది. దీంతో నాటుసారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని మద్యం తాగాలంటే రూ.100 వెచ్చించాల్సి వస్తున్నది. చీప్‌లిక్కర్ మద్యం బాటిల్ కొనాలన్నా రూ.100కుపైగా వ్యయమవుతుంది. దీంతో తక్కువవ ధరకు నాటుసారాయి (గుడుంబా) తాగేందుకు మందు బాబులు మొగ్గచూపుతున్నారు. పేదలు, కూలీలు నివసించే పలు గ్రామాల్లో గుడుంబా (సారా) అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే ఆలూరు మండల కే ంద్రంతో పాటు ఆస్పరి, చిప్పగిరి, పలుగ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండ గుడుంబా అమ్మకాలు కొనసాగుతు న్నాయి. రోజువారీ కూలీ పనులు చేసుకుని బ్రతికేవారు చాలా మంది నాటుసారాను

• వివరాలు 2లో

## నాటుసారాపై విస్తృతంగా దాడులు

**కర్నూలు హాస్పిటల్, మే 9, ప్రభాతవార్తః**

డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కర్నూలు వారి అదేశాల మేరకు కర్నూలు ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బంది కాల్వ గ్రామంలో వెహికల్స్ చేస్తుండగా వైకె తాండకు చెందిన లౌద్యనాయక్‌ను సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించగా బైకు సారాయి వదలి పారిపోయారు. బైక్ మరియు 30 లీటర్ల నాటుసారాను సా ్వధీనం చేసుకొని సదరు పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదుచేశామని త్వరలోనే పట్టుకుంటామని కర్నూలు ఎక్సైజ్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్ తెలిపారు. మునగాలపాడు గ్రామం నందు దాడులు జరపగా చెందిన మధు కృష్ణ అనే వ్యక్తి వద్ద 48ఎన్‌డిపిఎల్ మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసులునమోదుచేసినట్లు తెలిపారు. ఈదాడుల్లో కర్నూలు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె నవీన్‌బాబు, స్బిబ్బంది మురహోరి రాజు, చంద్రపాల్, వీరన్న, మధులుపాల్గొన్నారు.




## అమరవీరుడు మురళీ నాయక్

: ఘనంగా నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు







**కర్నూలు, మే 09, ప్రభాతవార్త :** దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు.. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.. వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు.. ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

## వైభవంగా శ్రీచౌడేశ్వరీదేవి పల్లకీ మహోత్సవం

**బనగానపల్లె, మే 9, ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకీ మహోత ్సవం నిర్వహించారు. ఈమేరక వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు అభిషేకాలు ఆలయ పూజారులు నిర్వహించారు. తదనంతరం సాయంకాలం అమ్మవారిని ఉత్స వమూర్తిని అందంగా అలంకరించి పల్లకీమీద కూర్చోండచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా వైభవంగా పల్లకీ మహోత ్సవం నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ జి కామేశ్వరమ్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**

భారతప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషాముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని, ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిసలు కాకుండ సంపూర్ణ అవగాహహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టరు జి.రజాకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషాముక్త్‌భారత్ అభియాన్ వార్షిక కార్యచరణ ప్రణాళిక 2024-2025పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిత్‌ఫాతిమా, ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్ రవికుమార్, డిఇఓ జనార్దనరెడ్డి, డిఐఓ



సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరిండెంట్ హుసేన్‌బాష, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తుపదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషాముక్త్‌భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశపెట్టిందన్నారు. ఈ మేరకు మాదక ద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదకలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదేవిధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనసమూహ ముఖ్యకూడలి ప్రాంతాల్లో హోర్డింగుల ఏర్పాటుతో పాటు, వాల్‌పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంధ సంస ్థలు, స్వయంసహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణకోసం జూన్1నుంచి జూన్26వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తుపదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గాను వ్యాసరచనపోటీలు, వక్తృత్వపోటీలను నిర్వహించాలని డిఇఓను కలెక్టరు ఆదేశించారు. బలహీనవర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయి అన్న అంశంపై అవగాహన తీసుకురావాలన్నారు. అనంతరం నషాముక్త్‌భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-2025లో చేర్చాల్సి న అంశాలపై డిఇ ఓ, ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హోం సూపరిండెంట్, డిఆర్‌డిఏ కోఆర్డినేటర్ డిఐఓ, మెప్మా, వైద్యసిబ్బంది జిల్లా కలెక్టరుకు వివరించారు.

# చిన్న సారు..పలుకు(బడి)..!

- విద్యాశాఖలో అక్రమార్కుడి తిష్ట
- క్యాడర్ చిన్నదైనా..పెత్తనమంతా ఆయనదే
- కార్యాలయ సిబ్బందికి తలనొప్పిగా మారిన వైనం
- ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యంతో భారీగా ఒప్పందం.?
- స్పందించని జిల్లా విద్యాశాఖాధికారి



"ఎమ్మిగనూరు విద్యాశాఖ కార్యాలయానికి అవినీతి చీడ పట్టుకుంది. ఇక్కడ ఫైళ్లు కదలాలంటే చేతులు తడపాల్సిందే నంటా.? ఏళ్ల తర(బడి) వచ్చిన మండల విద్యాశాఖాధికారి వైఖరి ఆ కార్యాలయానికి మాయని మచ్చగా మారిందని సిబ్బంది చర్చించుకుంటున్నారు. వివిధ పనుల నిమిత్తం నిత్యం వచ్చే ఉపాధ్యాయులు, వివిధ స్కూళ్ల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు అతని తీరుపై విసుగు చెందుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పలుకు(బడి)ని ఉపయోగించి కాలు నొప్పులు ఉన్నా..కూర్చున్న చోటే కార్యాలయంలో చక్రం తిప్పుతున్నాడన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి."

**ఎమ్మిగనూరు క్రైం, మే 09 ప్రభాతవార్త:**

ఆ ఉద్యోగి క్యాడర్ చిన్నది కానీ ఆయన చేసే పనులు మాత్రం జిల్లా స్థాయి అధికారుల పనులు. ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేట్, కార్పోరేట్ విద్యా స ంస్థలకు సంబంధించి ఏ పని జరగాలన్నా ఆ చిన్న సారును సంప్రదించాల్సి ందే. చిన్న స్థాయి బిల్లుల దగ్గర నుంచి పై స్థాయి అనుమతుల వరకు ఫైల్ కదలాలంటే ఆయన చేతులు తడపాల్సి ందే..ప్రైవేట్ పాఠశాలలపై ఫిర్యాదు వస్తే వెంటనే ఆ పాఠశాలలో తిష్ట వేసి వారిని విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి చివరికి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మాత్రం అధికారికి కూల్ డ్రింక్స్ తాగించి కూల్ చేయాల్సి ందేనంటా.? ప్రైవేట్ పాఠశాలల రెన్యూవల ్స్, ఎయిడెడ్ పాఠశాలల విషయాల్లో కూడా భారీగా దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని సైతం వేధిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన మాట వినకపోతే పార్టీ చోటా నాయకులతో ఫోన్ చేయించి మరీ బెదిరింపులకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.

**- ఏ ఫైలు కదలాలన్నా..!**

మండల విద్యా శాఖలో ఆయన చిన్న ఉద్యోగి. అయితే అంతా తానై వ్యవహరించడం గమనార్హం. ఏ చిన్ని పాటి ఫైలు కదలాలన్నా, చివరికి ఆర్టిఐ యాక్ట్ కు సంబంధించి ఫైల్ కదలాలన్నా ఆయన్ను దాటుకొని వెళ్లాల్సి ందే. ఇక్కడ ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు, రెన్యువల్, కొత్త పాఠశాలలకు పర్మిషన్‌కు సంబంధించి అంశాలన్నీ ఆయన కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సదరు ఉద్యోగి భారీ ఎత్తున ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఏదైనా పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన కొందరు ఉపాధ్యాయులకు ముందుగానే పని అయ్యేందుకు ఇంత ఖర్చవుతుందని చెప్పువడడం..అతని అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు ప్రజలు. కార్యాలయంలో సిబ్బందిని సైతం తాను చెప్పిన పని చేయకపోతే వేధింపులకు గురి చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**-వసతులు లేకున్నా..ఓకే చెప్తూ..!**

ఎమ్మిగనూరు పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాలలో మునిసిపాలిటీ, అగ్నిమాపక, ట్రాఫిక్, ఆర్‌అండ్‌బి శాఖల నుండి ఎన్‌ఓసిలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి పాఠశాలకు ఎకరం విస్తీర్ణంలో ఆట స్థలం ఉండాలి, విద్యార్థులకు సిబ్బందికి మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ప్రహరీ తదితర 20 రకాల నిబంధనలు పాటించాలి. చాలా చోట్ల ఇరుకైన అద్దె భవనాల్లోనే పాఠశాలలు నిర్వహిసు ్తన్నారు. ఇదే అదునుగా చేసుకున్న ఈ విద్యా శాఖాధికారి నిబంధనలు పాటించని పాఠశాలలను ఎంచుకొని యాజమాన్యల వద్ద వచ్చిన కాడికి నగదును దోచుకుంటూ ఇష్టారాజ్యంగా తన కార్యాకలపాలను నిర్వహిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- ఈ అధికారిపై చర్యలు తీసుకునే వారేలేరా..?**

ఈ విద్యాశాఖాధికారి అవినీతిపై ఉన్నతాధికారులు కనీసం స్పందించడం లేదు. రాజకీయ చోటా నాయకుల అండతో...

• వివరాలు 2లో



## పట్టుబడిన మద్యం ధ్వంసం..!

- 1903 లీటర్ల కర్ణాటక మద్యం ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

**ఆదోనిలీగల్, మే09, ప్రభాతవార్త;**

ఆదోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 103 కేసుల్లో పట్టుబడిన 1903 లీటర్ల కర్ణాటక మద్యాన్ని కర్నూలు ఏఈఎస్ ఆధ్వర్యంలో వాహనం కింద పడేసి నశింపజేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ శుక్రవారం తెలిపారు. వాటి విలువ రూ.7.95 లక్షలుగా ఉందన్నారు. కర్ణాటక మద్యాన్ని, నాటుసారాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**ఆదోని మే 9 ప్రభాతవార్త :**
స్థానిక ఆదోనిలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి ఐఎఫ్టియు పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని 11 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. కానీ ఉద్యోగాల గ్యారంటీ, నాణ్యత అమానుష స్థాయికి దిగజారింది.మరో పక్క కార్పొరేట్ కంపెనీల లాభాలు అనేక రెట్లు పెరిగాయి.దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగి పైనున్న 5 శాతం జనాభా వద్ద మొత్తం సంపదలో 70 శాతం ఉండగా,అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల వద్ద 3 శాతమే ఉన్నది.అసంఘటిత కార్మికుల వేతనాలు 201718తో పోల్చినపుడు 202324కు బాగా తగ్గాయి. ప్రపంచ ప్రజలంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికవర్గం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చింది. నేడు దీని అమలుకై రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఇవి అమల్లోకి వస్తే ఈ కోడ్స్ వలన నిర్దేశిత కాల ఉద్యోగాల (ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్) ప్రవేశంతో ఉద్యోగ భద్రత ఉండదు. కార్మికులను తొలగించే అధికారం యజమానులకు వస్తుంది.లక్షలాది కోట్ల రూపాయల ఈపీఎఫ్, ఈపీఎస్, ఈఎస్ఐ నిల్వలు స్టాక్ మార్కెట్లో మరియు మెడికల్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ల హస్తగతమవుతాయి. కార్మికులకు సామాజిక భద్రత నశిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కార్మికులను కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే విధానమే లేబర్కోడ్స్. వీటి అమలును దేశవ్యాప్తంగా కార్మికవర్గం వ్యతిరేకిస్తోంది. పేదలను దాతల దయా దాక్షిణ్యాలకు వదిలేసే రాష్ట్ర ఎన్.డి.ఏ ప్రభుత్వ విధానాన్ని రాష్ట్ర సదస్సు ఖండిస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచటానికి, పని పరిస్థితులను మెరుగుపర్చటానికి సిద్ధంగా లేదు. రాష్ట్రంలో 200607 నుండి షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్లో ఉన్న 50 లక్షల మంది కార్మికులకు మూడు సార్లు జరగాల్సిన వేతన సవరణ జరగలేదు. కార్మిక చట్టాల అమలును పర్యవేక్షించే తనిఖీలు నిలిపేశారు. ఈ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని సదస్సు తీవ్రంగా ఖండిస్తోంది. రాష్ట్రంలో కూడా లేబర్కోడ్స్ అమలుకు దూకుడుగా ప్రయత్నిస్తున్నారు. ఇది కార్మిక వ్యతిరేక చర్య. దీన్ని ప్రతిఘటిద్దాం. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛ, అసమ్మతి హక్కు, మత స్వేచ్ఛ తదితర ప్రాథమిక హక్కులపై మోడీ ప్రభుత్వం తీవ్రంగా దాడి చేస్తోంది.చివరకు కార్మికుల సమిష్టి కార్యాచరణ, భారతీయ న్యాయ సంహితను ఉపయోగించి కార్మికులను, నాయకులను జైళ్లకు పంపుతున్నారు. కార్మిక వర్గంపై జరుగుతున్న ఈ వినాశకర దాడులను రాష్ట్ర సదస్సు తీవ్రంగా ఖండిస్తోంది.రాష్ట్రంలో మే 20న రాష్ట్రంలోని లక్షలాది మంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని ఐఎఫ్టియు జయప్రదం చేయాలనీ కార్మికవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ,రైతు కూలి సంఘం నాయకులు సౌరప్ప, ఐఎఫ్టియు నాయకులు నారాయణ,కుమార్, తదితర ఐ ఎఫ్ టివి నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మాట్లాడారు.

# అర్హులంతా రేషన్కార్డులకు దరఖాస్తు చేసుకోండి

**– కోవెలకుంట్ల తహశీల్దారు పవన్కుమార్రెడ్డి**

**కోవెలకుంట్ల, మే 9, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం నూతన బియ్యం కార్డుమంజూరుకు అనుమతి ఇస్తూ జిఓ ఉత్తర్వులు విడుదల చేసిందని కోవెలకుంట్ల తహశీల్దారు పవన్కుమార్రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పౌరసరఫరాలశాఖ ఈ మేరకు అందరికి బియ్యం కార్డులు ఇవ్వడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామసచివాలయాల్లో బియ్యంకార్డులకు సంబంధించిన సేవలు పొందవచ్చునన్నారు. ఒంటరి మహిళలకు కూడ బియ్యం కార్డుల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొత్తరేషన్కార్డు, బియ్యంకార్డులు, కుటుంబసభ్యుల విభజనకు, కొత్త సభ్యులను చేర్చుటకు, చిరునామా మార్పుకోసం, మృతిచెందిన వారి పేర్లు తొలగింపునకు, బియ్యం కార్డును స్వచ్ఛంధంగా వదులుకోవడానికి, రైస్కార్డులో ఆధార్సీడింగ్ తప్పుగా ఉన్నట్లయితే సరిచేసుకోవడానికి ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలు అందుబాటులోనికి రానున్నాయని పవన్కుమార్రెడ్డి తెలిపారు.

# బాల్యవివాహాలను అరికట్టాలి



**బండిఆత్మకూరు, మే 9, ప్రభాతవార్త:** బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిదని ఐడిసిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. మండలంలోని పలు గ్రామాలోల కిశోర వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్లో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహాల కమిటీ సభ్యులు కిశోర బాలికలతో గ్రూపులు తయారుచేశారు. ఈసందర్బంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే దుష్ ప్రభావం, పరిశుభ్రత, కౌమారదశలో రక్తహీనత భారీనపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు విషయాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా చాలవరకు నివారించవచ్చున్నారు. బాలికల వయసు నిర్ధారణ జనణ ధృవపత్రం లేదా స్కూల్ సర్టిఫికెట్ ద్వారానే నిర్ధారించబడుతుందని తెలిపారు. అధార్కార్డులో ఉన్న వయసు పరిగణించబడదని తెలిపారు. అనంతరం సంతజూటూరు, చిన్నదేవులాపురం, నారాయణపురం గ్రామాల్లో కిశోర వికాసం సంరక్షణ క్యాంపెయిన్లో అక్కడున్న వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఓఆర్డబ్ల్యు లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఎఎన్ఎంలు, విఓఏలు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న.. గుడుంబా..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

నిషేధిత గుడుంబాపై నిఘాకరువు: నిషేధి గుడుంబాపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రధానంగా నాటుసారాతయారుచేసే వాటిపై దృష్టి సారించక పోవడంతో నాటుసారా తయారువుతున్నదని వాదన వినిపిసున్నదది. అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టిసారించవలసిన అవసవరం ఎంతైనా ఉంది. గుట్టుగా తయారుచేస్తూ వివిధ ప్రాంతాల్లో కొందరుతక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురాశతో గుడుంబాను పెద్దఎత్తున తయారుచేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు నామామత్రంగా దాడులు నిర్వహిస్తున్నారు. మూలమూలన వెతక కుండ ఎక్కడో ఒక చోట దాడులు నిర్వహిస్తున్నారు. దాడులు నిర్వహించే సమయంలో అదేశాఖలో పనిచేసున్న సిబ్బందితో పాటు డ్రైవర్లుసమాచారం అందించి సారాతయారీదారులకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్రింది స్థాయి సిబ్బందిని ప్రక్కనబెట్టి ఉన్నతాధికారులు నాటుసారాపై దృష్టి సారించి దాడులు నిర్వహిస్తే మండలంలో నాటుసారా రూపు మాపవచ్చుననే వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి.

**నిషేధిత నాటుసారా అమ్మితే కఠినచర్యలు:** ఎక్సైజ్ ఎస్ఐ నవీన్:నిషేధిత నాటుసారాను గ్రామాల్లో విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుటామని ఎక్సైజ్ ఎస్ఐ నవీన్ తెలిపారు. ప్రస్తుతం నవోదయ కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామంల ఓ అవగాహన సదస్సు నిర్వహిస్తూ గ్రామస్తులకు, నాటుసారా తయరీదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. అలాగే నాటుసారాను సేవించడం ద్వారా పలు ఆరోగ్యసమస్యలు ఏర్పడతాయని గ్రామాలకు నవోదయ కార్య క్రమానికి వెళ్లినపుడు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. అలూరు మండలంలోని అరికెర. అరికెరతండా, కొత్తపేట, నవోదయ కార్యక్రమాల ట్ల భాగంగా నాటుసారా తయారుచేసిన వ్యక్తులపై బైండోవర్కేసు నమోదుచేసి గ్రామబహిష్కరణ చేస్తామపి ఆయన పలు మండలాల్లో నాటుసారా తయారుచేసే వారిని హెచ్చరించామన్నారు. ఆలూరు మండలంలోని కొన్నిగ్రామాల్లో నవోదయ కార్యక్రమంలో భాగంగా నాటుసారా సేవిస్తే ఎలాంటి ఇబ్బందులకు గురవుతారన్నది వీడియో ద్వారా అవగాహన కల్పిస్తూ కౌన్సెలిగ్ ఇచ్చినట్లు ఎస్ఐ నవీన్ తెలియజేశారు.

# చిన్న సారు..పలుకు(బడి)..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను ఆదాయ వనరుగా మార్చుకున్నా చర్యలు శూన్యం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అవినీతి విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

**–స్ప ందించడం లేదు..!**

ఎమ్మిగనూరు మండల విద్యాశాఖాధికారి అవినీతిపై, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై డిప్యూటీ డిఈఓకు ఫోన్ చేసి వివరణ కోరగా అందుకు ఆయన నాకు ఏలాంటి అధికారం లేదు..జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల అనుసారంగా విచారణ చేసే బాధ్యత మాకు ఉంటుంది. మండల విద్యాశాఖ అధికారిపై , నిబంధనలకు విర్దుదంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకునే బాధ్యత జిల్లా విద్యాశాఖాధికారిదే నని సమాదానం చెప్పడం జరిగింది. వివరణ కోరేందుకు జిల్లా విద్యాశాఖాధికారి సెల్ నెంబర్ : – 9849909113కు గత కొద్ది రోజుల నుంచి ఫోన్ చేస్తే స్పందించడం లేదు. జిల్లా విద్యా శాఖాధికారే స్పందించకుంటే మరి విద్యా దోపిడిని ఆరికట్టేది ఏవరు అని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు..?

# లేబర్కోడ్ల రద్దుకోసం ఈనెల20న సమ్మె



**ఆలూరు రూరల్, మే 9. ప్రభాతవార్త**

లేబర్కోడ్లను రద్దుచేసిఇ అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారానికై అఖిలభారత కేంద్ర కార్మికసంఘాల పిలుపుమేరకు ఈనెల 20న తలపెట్టిన సమ్మెకు సహకరించాలని సిఐటియు నాయకులు నారాయణస్వామి కోరారు. శుక్రవారం స్థానిక సిడిపిఓ కార్యాలయంలో సూపర్వైజర్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ సమ్మెలో రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు, మిని వర్కర్లు అందరు పాల్గొనాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉదో్యగులుగా గుర్తించాలనా్నరు. ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ జిఓనెం.8ని మార్పుచేసి పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేసి మినీ అంగన్వాడీకేంద్రాలను మెయిన్సెంటర్లుగా మార్పుచేస్తూ జిఓ ఇచ్చి వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయశ్రీ, భారతీ, ఫరీదాబి, కమల, మాణిక్యమ్మ, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో తూనికలు, కొలతలు వారోత్సవాలు

**నంద్యాల టెక్కె, 09 మే, ప్రభాతవార్త:**

ప్రపంచ తూనికలు, కొలతలు వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల పట్టణంలోని విశాల్ మార్ట్, మోర్ మార్కెట్లో తూనికలు, కొలతలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వినియోగదారుల అధ్యక్షులు ఎస్.అమీర్బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ జిలాని బాషా, ఇన్స్పెక్టర్ అనితలు ప్రజలకు అవగాహన కల్పించారు. వస్తువులను కొనుగోలు చేసినప్పుడు తూకం సరిగా ఉన్నదో లేదో కొనుగోలుదారులు చూసుకోవాలని, ప్యాకింగ్ చేసిన తేది, గడువు తేదీని చూసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి మార్ట్ బయట ఎలక్ట్రానిక్ కాటా ఉంటుందని ఏవైనా అనుమానాలు ఉంటే తూకం వేసుకుని సరిగ్గా ఉందో లేదో నిర్ధారించుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో వినియోగదారుల సభ్యులు శ్రీనివాసులు, తూనికలు, కొలతలు సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**ఆత్మకూరు,మే09,ప్రభాతవార్త:** కార్మికులకు, ఉద్యోగులకు ప్రజలకు నష్టం కలిగించే కార్మిక చట్టాలను నీర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అన్నారు. శుక్రవారం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్నాయక్, ఎల్ఐసి యూనియన్ నాయకులు విజయ్కుమార్, నాగన్న, ఎన్జీఓస్ సంఘం తాలుక సహాయ కార్యదర్శి రాజశేఖర్, బ్యాంకు యూనియన్ నాయకులు ఆంజనేయులు, సిఐటియు పట్టణ ఉపాధ్యాక్షులు రణదీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహానాయక్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాబాష, వీరన్న, వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సి.వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు మల్లయ్యలు మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న కార్మిక చట్టాలని బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే పద్దతిలో కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్లుగా విభజించి కార్మికులను పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే పద్దతిలో కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్లుగా విభజించి కార్మికులను ఇబ్బందులకు గరి చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. మే 20న చేపట్టే దేశ వ్యాప్తలో కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# రైల్వే పట్టాలు దాటడం చట్టరీత్యా నేరం

**– ప్రజలకు అవగాహన కల్పించిన రైల్వే ఎస్ఐ మల్లేశ్వరయ్య**




**ఆదోనిలీగల్, మే09, ప్రభాతవార్త;** అనాధికారిక ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ దాటడం చట్టరీత్యా నేరమని ఆదోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ మల్లేశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని మండలం గణేకల్ గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ ప్రాంతాల్లో జలు తమతమ పొలాలకు వెళ్లే సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రైళ్లు ఎప్పుడు ఏ సమయంలో వెళ్తాయో కూడా గ్రామ ప్రజలకు తెలియదన్నారు. రైల్వే ట్రాక్ దాటేటప్పుడు చాలా జాగ్రత్తగా రైలు వస్తున్నాయో లేదో చూసుకుని గమనించి గుర్తించి రైల్వే ట్రాక్ దాటాలన్నారు. రైతులు తమ పొలాలకు వారి వారి పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అజాగ్రత్తగా వెళ్లి రైల్వే ట్రాక్ దాటడంతో ఇటీవల గణేకల్ గ్రామంలో బంగారయ్య అనే వ్యక్తి మృతిచెందాడన్నారు. రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న గ్రామంలో అన్ని కూడా అతి జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవుని ప్రాణాలు దేవుడిచ్చిన వరమని, జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం మానవులపై ఉందన్నారు. విలువైన ప్రాణాలు కోల్పోతే ఆ మనిషి కుటుంబం ఎన్నన ఇబ్బందుల్లో పడుతుందన్న విషయాన్ని గమనించాలన్ననరు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్ననరు.

# గడివేముల మండలానికి 1027 కౌలుకార్డుల మంజూరు

**– అర్హులైన కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డు ఉపయోగాలను తెలియజేయండి**

**– రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందికి సూచించిన ఏఓ హేమసుందర్రెడ్డి**



**గడివేముల, మే09, ప్రభాతవార్త;** గడివేముల మండలానికి 1027 కౌలు కార్డులు మంజూరయ్యాయని మండల వ్యవసాయాధికారి (ఏఓ) హేమసుందర్రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కౌలు గుర్తింపు కార్డులపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలియజేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతు సోదరుల నుంచి ఆధార్ కార్డు, వన్బీ, బ్యాంకు ఖాతా, ఫోటోలు, ఓనర్ మరియు కౌలుదారుడు ఇద్దరు వచ్చి వ్యవసాయ మరియు రెవెన్యూశాఖ సిబ్బంది సమక్షంలో అగ్రిమెంట్ చేసుకుని, అప్లికేషన్ ఫారం ఇద్దరి సమ్మతితో ఇవ్వాలన్నారు. అర్హులైన వారు కౌలు కార్డు పొందాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన సెంటు పొలంలేని రైతులకు సంవత్సరానికి మూడు విడతల్లో రూ.20 వేలు జమ అవుతుందన్నారు. ఒక కుటుంబానికి ఒకరికి మాత్రమే అర్హత ఉంటుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఎస్సీకార్పొరేషన్ లోన్ల ధరఖాస్తులకు గడువు పెంచాలి



**కర్నూలు హాస్పిటల్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ అభ్యర్థులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం బ్యాంకు లింకుడు రుణాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అన్లైన్లో అప్లయి చేసుకోవడానికి మే 10 చివరి తేది ఉండగా గత రెండు రోజుల నుండి సర్వర్ పనిచేయకపోవడం నేడు చివరి దినం కావడంతో చాల మంది అభ్యర్థులు నష్టపోతున్నారని ధరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించాలని ఏఐవైఎఫ్, డిహెచ్పిఎస్ అధ్వర్యంలో ఎస్సీకారొ్పరేషన్ (ఈఓ) ఎగ్జిక్యూటివ్ అఫీసర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర అధ్యక్షులు నాగరాజు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, నగర నాయకులు దావీదు పాలొ్గన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుండి ఇప్పటి వరకు ఎస్సీకార్పొరేషన్ ద్వారా ఎలాంటి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయలేదని దాదాపు 8 సంవత్సరాల కూటమి ప్రభుత్వం ఎస్సీకార్పొరేషన్ ద్వారా ఎస్సీ ప్రజలకు స్వయం ఉపాధి కోసం బ్యాంకు లింకుడు రుణాల కోసం నోటీఫికేషన్ ఇచ్చి మే 10 చివరి గడువు పెట్టడంతో అయితే రెండు రోజులు సర్వర్ పనిచేయకపోవడంతో మే 10 సెలవుదినం కావడంతో చాల మంది అభ్యర్థులు తీవ్ర అందోళన చెందుతున్నారని ప్రభుత్వం స్పందించి ధరఖాస్తులకు గడువు పెంచి ప్రతి అభ్యర్థికి లోన్ మంజూరు చేసి ఎస్సీ ప్రజల అభ్యన్నతికి పాటుపడాలని కోరారు.

# నూతన ధర్మకర్తమండలి సభ్యులకు నోటీఫికేషన్ విడుదల

**బండిఆత్మకూరు, మే 9, ప్రభాతవార్త:**


నూతన ధర్మకర్త మండలి సభ్యుల నియామకం కొరకు దేవదాయశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందని అయా దేవస్థానాల ఈఓ నాగప్రసాద్ తెలిపారు. మండలంలోని ఈర్నపాడు గ్రామంలో శ్రీచెన్నకేశవ ఈశ్వర కోదండరామస్వామి దేవస్థానానికి బండిఆత్మకూరులో శ్రీలక్ష్మీ జనార్ధన ఆంజనేయస్వామి దేవస్థానానికి సింగవరం గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానానికి సంతజూటూరు గ్రామంలో శ్రీచెన్నకేశవ ఆంజనేయస్వామి దేవస్థానానికి, పెద్దదేవులాపురం శ్రీవరదరాజ ఆంజనేయ లింగమయ్యస్వామి దేవస్థానానికి కడమలకాల్వలో శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానానికి, భోజన గ్రామంలో శ్రీముక్తేశ్వరస్వామి దేవస్థానానికి నూతన దర్మకర్తల మండలి సభ్యులను నియమించుకోవాలని ఏఓ నాగప్రసాద్ తెలిపారు. అసక్తిగల వారు ఒక్కొక్క దేవస్థానానికి 9 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని అయా ధరఖాస్తులను 25-05-2025లోపు దేవదాయశాఖ కార్యాలయానికి పంపాలని ఈఓ తెలిపారు.

# వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్, మాజీ ఎంపీ

**– ఘనంగా డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ వివాహ మహోత్సవం**

**దేవనకొండ, మే09, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన దేవనకొండలో శుక్రవారం డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. వివాహ వేడుకల్లో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీ సంజీవ్కుమార్, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంతం జ్యోతి, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జునగౌడ్, నాగరాజుగౌడ్, టీడీపీ నాయకులు రామారావునాయుడు, బిల్లేకల్ వెంకటేష్, పురుషోత్తంగౌడ్, రాజశేఖర్గౌడ్, వివిధ గ్రామాల ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రజితోత్సవ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒకరికి ధన్యవాదములు

**ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య**

**బనగానపల్లె రూరల్ మే 9 ప్రభాతవార్త:** ఫోటో రైటప్: సమావేశం లో మాట్లాడుతున్న టంగుటూరి శీనయ్య బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో గల కోవెలకుంట్ల పట్టణంలోని స్థానిక అమ్మవారిశాల నందు వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి రజితోత్సవకుంభాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య హృదయపూర్వక ధన్యవాదలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ,కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేకంటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో రజతోత్సవ కుంభాభిషేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చాలా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనాలు, మౌలికసదుపాయాలు, మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఆయన సతీమణి రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కుంబాభిషేక వేడుకల్లో బీసీ ఇందిరా రెడ్డి పాల్గొని అమ్మవారికి వడిబియ్యం సమర్పించడం జరిగిందని టంగుటూరి శీనయ్య తెలిపారు.అలాగే మహిళా మండలి అధ్యక్షురాలు వందన మహిళా మండలి సభ్యుల సహకారంతో అమ్మవారి పూజా కార్యక్రమాలు ఒడిబియ్యము కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కర్నాటి అభిలాష్ యువజన సంఘం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం లో చురుకుగా సేవ చేయడం జరిగిందని మరియు మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇస్కాల ప్రసాదు భోజన



సదుపాయాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండ వచ్చిన ప్రతి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు చక్కగా భోజన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయడం జరిగిందని ముఖ్యంగా పెండేకంటి సుబ్రహ్మణ్యం దాదాపు మూడు నెలల నుండి చాలా కష్టపడి ఆర్యవైశ్య పెద్దల సలహాలను తీసుకుని ఈ రజతోత్సవ వేడుకలను కనివిని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా చేసినటువంటి పెండేకంటి సుబ్రహ్మణ్యం కి ఇంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరున ముఖ్యంగా కోవెలకుంట్ల ఆర్యవైశ్యుల అందరికీ బనగానపల్లె ఆర్యవైశ్య సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘంశాశ్వత గౌరవాధ్యక్షులు పిఎస్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భరతుడు, కాసుల జంగం శెట్టి, బింగుమళ్ల సుబ్రహ్మణ్యం, కేతేపల్లి శివరాజు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల ధర్నా




**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం దగ్గర ఉపాధ్యాయ, విద్యారంగసమస్యలపై నిర్వహించిన ధర్నాలో ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు పాల్గొని విజయవంతం చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎపిటిఎఫ్ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ యథావిధిగా ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కొనసాగించాలన్నారు. ఉన్నతీకరించిన ఉన్నతపాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండ ప్రదానోపాధ్యాయుని పిడి పోస్టులను కేటాయించాలన్నారు. బదిలీలు, పదోన్నతులు మాన్యువల్ విధానంలో చేపట్టాలన్నారు.12వ పిఆర్‌సి కమీషన్‌ను నియమించాలన్నారు. మూడు డిఏలను విడుదల చేయడంతో పాటు సిసిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. మెమోనెంబరు 57ను అమలుపరచి డిఎస్‌సి వారికి న్యాయం చేయాలన్నారు. 11వ పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలనా న్నరు. ఉన్నతపాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు వారానికి 32పీరియడ్లు మాత్రమే కేటాయించాలని వారు డిమాండు చేశారు.

## బాల్య వివాహాల వలన ఆరోగ్య సమస్యలు వస్తాయి

**నందికొట్కూరు,మే 9,ప్రభాతవార్త:** తల్లి దండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని నంద్యాల జిల్లా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్న ప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో 2వ అంగన్వాడీ కేంద్రంలో కిషోరి వికాసం-వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు మరియు ఆరోగ్యంపై ప్రభావాలు అనే అంశంపై కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు 12 నుంచి 18 సంవత్సరాల మధ్య గల బాలికలకు బాల్య వివాహాల వలన కలిగే ప్రతికూల పరిణాల గురిచి మరియు పిన్న వయస్సులో గర్భధారణ, పునరుత్పత్తి ఆరోగ్య సమస్యల ప్రమాదాల గురించి ఆమె వివరించారు. బాల్య వివాహాల కారణగా చిన్న వయస్సులోనే గర్భం ధరించడం వలన మాతా శిశుమరణాలకు ఇతర ఆనారోగ్యాలకు దారితీస్తాయని అన్ని సమస్యలు ఉత్పన్నవమవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఎఫ్ విజయలక్ష్మి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి లావణ్య, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మిదేవి, ఆశా వర్కర్ క్రిష్ణవేణి, కిషోర బాలికలు పాల్గొన్నారు.



## వీరశైవులకు రుద్ర భూములను ప్రభుత్వం తక్షణమే కేటాయించాలి

**తుగ్గలి,మే 9,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీరశైవ లింగాయత్‌లకు ప్రభుత్వం వెంటనే రుద్ర భూములను కేటాయించాలని టిడిపి సాధికార రాష్ట్ర సభ్యులు వీరశైవ లింగాయత్ బాడద కౌశిక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు వీరశైవులు అధికంగా గల ప్రాంతాలలో ప్రభుత్వ అధికారులు స్మశానవాటికలను (రుద్రభూమి) ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది లింగాయత్‌లు ఉండగా ఉమ్మడి జిల్లాలో ఒక లక్ష 80వేల మంది ఉన్నారని, ఒక్క పత్తికొండ నియోజకవర్గంలోనే ఆరు వేల మంది లింగాయత్‌లు ఉన్నారని ఆయన తెలిపారు. అన్ని విధాల వెనుకబడిన లింగాయత్‌లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ఆర్థికంగా, రాజకీయంగా, ఎదిగేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## నేడే శ్రీలక్ష్మినరసింహ్మస్వామి మహోత్సవం

**పత్తికొండ,మే 9,ప్రభాతవార్త:**

ఈ నెల 10వ తేదీన శ్రీ పత్తికొండ ఈరన్న స్వామి దేవస్థానం నందు శ్రీలక్ష్మినరసింహ్మస్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని దేవస్థానం ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పాత్రులు కావాలని వారు తెలిపారు.



## కలెక్టర్ గారు బేడ బుడగ జంగం పిల్లలకు న్యాయం చేయండి

**నంద్యాల హాస్పటల్,మే 9,ప్రభాతవార్త:** కలెక్టర్ గారు రాష్ట్ర ప్రభుత్వం భారీగా డియస్సీనిఇ వదిలిందని అందులో మా బేడ బుడగ జంగం పిల్లలకు అవకాశం కలుగాలంటే కుల ధృవీకరణ పత్రం ఎంతో అవసరమని కాని ఇంత వరకు మాకు కులధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని దీంతో బేడబుడగ జంగాల విద్యార్థులు డియస్సీలో పాల్గొన లేక పోతున్నారని తెలుపుతు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లుగా బేడా బుడగ జంగం జిల్లా అధ్యక్షులు శిరసాల జంబులన్న తెలిపారు. ప్రస్తుతం బేడ బుడగ జంగం వారికి ఎస్సీ కుల సర్టిఫికెట్ లేనందున ఎస్సీ సర్టిఫికెట్ వచ్చేంత వరకు ఓసి సర్టిఫకెట్ అయిన ఇవ్వాలని కలెక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిశాల సుంకమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నట్లుగా ఆయన తెలిపారు.



## బాల్య వివాహాలు బాలికల సామార్థ్యాన్ని బలహీనం చేస్తాయి

**ఆళ్లగడ్డ, మే 9, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు బాలికలపై అసమాన ప్రభావం చూపుతాయని వారి విద్యను ఆపి ఆరోగ్యాన్ని క్షీణింపచేస్తాయని అలాగే వారి అవకాశాలను సామారా థ్యన్ని బలహీనం చేస్తాయని అంగన్‌వాడీ సూపర్వైజర్ దస్తగిరమ్మ తెలిపారు. కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పునరుత్పత్తి ఆరోగ్యం బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావంపై ఆళ్లగడ్డ అర్బన్ పరిధిలోని 39వ 5వ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సూపర్వైజర్ దస్తగిరమ్మ హాజరయి 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు పునరుత్పత్తి, ఆరోగ్యం, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలి ్పంచారు. ఈకార్య క్రమంలో ఎంఎస్‌కే గ్రీస్మ, అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, శాంతమ్మ, ఉశేనమ్మ, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**– ఏసీడిపీఓ మంగవలి**
**– కిశోర్ బాలికలకు అవగాహన సదస్సు**

**పాములపాడు (రూరల్), మే 9, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని డిసిపీఓ స ్వప్న, అడిషనల్ సీడీపీఓ మంగవలిలు అన్నారు. శుక్రవారం పాములపాడు అంగన్‌వాడీ కేంద్రం 4 నందు కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కిశోర బాలికలకు ఏసీపీఓ స్వప్న, ఏసీడీపీఓ మంగవలి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార లోపాలు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల లాభాలు ప్రతి బాలిక చదువుకోవాలనే అంశంపై, బాలికలపై జరిగే వేధింపులు, మహిళలకున్న చట్టాలు, తదితరవాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు లలితా ప్రభావతి, వెంకటేశ్వరమ్మ, అంగన్వ్వాడీ టీచర్లు శివలక్ష్మి, నాగమ్మ, ఆశా వర్కర్లు పాల్గ్గొన్నారు.



## వైభవంగా ప్రతిష్టమహోత్సవం

**కొత్తపల్లె, మే 9, ప్రభాతవార్త:** కొత్లపల్లె మండలం సింగరాజుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి కామాక్షి సమేత కాశీవిశ్వనాథ స్వామి విగ్రహా ప్రతిష్ట శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజతో పూజలు ప్రారంభమయ్యాయి. విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం ధ్వజస్థంబాన్ని నిలబెట్టారు. సాయంత్రం సీతారామచంద్ర కామాక్షి సమేత కాశీవిశ్వనాథ స్వాముల కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భానుముక్కల టర్నింగ్‌కు రాని పల్లెవెలుగు బస్సు డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలి

**పాములపాడు (రూరల్), మే 9, ప్రభాతవార్త:**

భానుముక్కల టర్నింగ్‌కు రాకుండా నేషనల్ హైవే పైనే ప్రయాణికులను దింపు వెళ్తున్న పల్లెవెలుగు బస్సు డ్రైవర్లు, కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని భానుముక్కల, వేంపెంట, భానకచర్ల, గుండాల నట్టు గ్రామాల ప్రజలు కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 3.10 గంటలకు కరూ ్నలు నుండి ఆత్మకూరు వెళ్తున్న 4099 నంబరు గల పల్లెవెలుగు బస్సు భానుముక్కల టర్నింగ్ వరకు రాకుండా ప్రయాణికులను నేషనల్ హైవేపై దింపి వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కండక్టరు టర్నింగ్‌కు రాదు ఇక్కడే దిగాలనిచెప ్పడంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మండుటెండలో చిన్నపిల్లలు, ప్రయాణికుల్లో కొందరు కంటి అపరేషన్ చేసుకొని ఎండకు నడవలేక ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసి డిఎం స్పందించి డ్రైవర్, కండక్టర్‌లపై చర్యలు తీసుకొని ప్రతి పల్లెవెలుగు బస్సు భానుముక్కల టర్నింగ్ వరకు వచ్చేవిధంగా చూడాలని ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని వారు డిఎంను కోరారు. భానుముక్కల టర్నింగ్‌కు సుమారు నాలుగైదు గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారని తెలిపారు.



## వృద్ధాశ్రమంలో ఉచితంగా హోమియో మందులు పంపిణి

**పత్తికొండ,మే 9,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలో ఉన్న వృద్ధాశ్రమంలో డాక్టర్.గౌస్ బేగం వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా హోమియో మందులు పంపిణి చేశారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల వ్యాధి గ్రస్తులకు మందులు అందజేసి వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని చల్లని ప్రదేశంలో ఉండాలని, అరగంటకు ఒక సారి నీరు త్రాగాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వృద్ధులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.




బీజేపీ కుట్రతో ఆర్.డి.టి సెట్ రద్దు ఆదోని మే 9 ప్రభాతవార్త. బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించడం వల్లనే ఆర్.డి.టి సెట్ రద్దయిందని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ ఆరోపించారు.ఆయన మాట్లాడుతూ విదేశీ సహాయ చట్టం రెన్యూవల్ ను నిరోధించి సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం అప్రజాస్వామిక మన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు, పండ్ల తోటల అభివృద్ధి,దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల విద్య వైద్య సేవలందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందిస్తూ ఆర్డీటీ సంస్థ చేయుత అందించిందని గుర్తు చేశారు.ఆ చట్టాన్ని కొనసాగించకపోవడంతో వారి ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయన్నారు.నిస్వార్థ సేవలకు బీజేపీ ప్రభుత్వా రాజకీయ అడ్డంకులు సృష్టించడం తగదన్నారు.

## మెడికల్ లీవ్ లో ఉన్న కొందరు ఉద్యోగులు

**: పంచాయతీ కార్యదర్శి నాగరాజు.**

**ఆదోని రూరల్ మే 9 ప్రభాతవార్త** మండల పరిధిలోని బల్లెకల్ గ్రామంలో డివైఎఫ్ఐ నాయకులు సర్వీసుల కోసం సచివాలయానికి వెళితే సిబ్బంది ఎవరూ లేకపోవడంతో సచివాల సిబ్బంది ఎవరు లేరని ప్రెస్ నోట్ ఇవ్వడం జరిగింది అని ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి నాగరాజు వివరణ కోరగా బల్లెకల్ సచివాలయంలో ఒకరు డిప్టేషన్ కొందరు మెడికల్ లీవ్ లో ఉన్నారని ఆ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహిళా పోలీస్ మాత్రమే విధుల్లో ఉన్నారని తెలియజేశారు. అక్కడ సిబ్బంది కొరత కూడా ఉందని ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు

## నేడువిద్యుత్ సరఫరా అంతరాయం

**ఆదోని మే 9 ప్రభాతవార్త :**

నేడు 2వ శనివారం కావడంతో 33/11 కెవి సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కార్యకలాపాలు షెడ్యూల్ చేయబడ్డాయి. అందువల్ల, నేడు ఆదోని పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఏ పురుషోత్తం తెలిపారు సమయం ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.కావున ఆదోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల వినియోగదారులందరూ సహకరించాలని కోరుతున్నారు. ఏదైనా అసౌకర్యం కలిగితే చాలా చింతిస్తున్నాము తెలిపారు

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**గడివేముల, మే09, ప్రభాతవార్త;** మండలంలోని బొల్లవరం గ్రామానికి చెందిన గువ్వలరాజు అనే వ్యక్తి అనుమానస్పదంగా అదృశ్యమయ్యాడు. శుక్రవారంనాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజు భార్యతో మనస్పర్థల నేపథ్యంలో విడిగా ఉంటున్నాడని, చివరిసారిగా ఏప్రిల్ 26వ తేదీన మండలకేంద్రమైన గడివేములలోని ఓ సెల్‌ఫోన్ షాపులో అతని ఫోన్ పెట్టి కనిపించలేదన్నారు. రాజు సోదరుడు గువ్వల జనార్ధన్, కుమారుడు వెంకటేష్‌లు గాలించినా ఫలితం లేకపోవడంతో శుక్రవారంనాడు గడివేముల పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## వడ్ల క్రయ విక్రయాలపై వ్యాపారస్థులు ముందుకు రావాలి

**కల్లూరు, మే 9, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు వరిధాన్యం పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు ప్రతిరోజు జరుగుతున్నాయి. రైతు సోదరులు వారి ఉత్పత్తులైన వడ్లు అమ్ముకోవడానికి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. కావునా అసక్తి గల వ్యాపారస్థులు మరియు రైస్ మిల్లర్లు మార్కెట్‌యార్డు కార్యాలయం నందు సంప్రదించి లైసెన్స్‌లు పొంది వడ్ల క్రయ విక్రయాల యందు పాల్గొనాల్సిందిగా మార్కెట్‌యార్డు కమిటీ కార్యదర్శి ఆర్ జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.



## నంద్యాలలో పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**– రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధిపై చర్చలు**



**నంద్యాల హాస్పటల్,మే 9,ప్రభాతవార్త:**

నంద్యాలలో పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని,యూనివర్శిటిలో రాజకీయ జోక్యంను వ్యతిరేకించాలని ఎస్.ఎఫ్.ఐ. నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్శిటీల కో-కన్వీనర్ ఎం.ఆర్.నాయక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు అబ్దుల్లా, రంగప్పారాయలసీమ యూనివర్శిటీ వి.సి.ప్రో.వెంకట బసవరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా వారు విసితో యూనివర్శిటీ అభివృద్ధిపై చర్చలు జరిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 2010లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక్క యూనివర్శిటి ఏర్పాటు జరిగిందని,అందులో భాగంగా కర్నూలు యూనివర్శిటిని ఏర్పాటు చేశారని, అన్ని యూనివర్శిటీలు అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంటే ఆర్‌యూ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు అభివృద్ధికి ఆమడ దూరం ఉందని, కుల రాజకీయాలు, గ్రూప్ రాజకీయాలు, బయట నుండి నాయకుల జోక్యం అధికంగా ఉండడంతో యూనివర్శిటి గ్రాండ్ కమీషన్ యుజిఎస్‌ను ఏమాత్రం లెక్క చేయకుండా రాజకీయ నాకుల ఆగడాల వలన అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు తెలిపారు. 2020లో వచ్చిన రూస నిధులు నేటికి ఇంకా ఉపయోగించుకోక పోతే కొత్త నిధులు ఎలా మంజూరు అవుతాయని, విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు కాగితం నాణ్యత లేక పోవడంతో పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి అయిన ఆర్.యూ.లో మాత్రం ఆలస్యంగా జరపడం,పరీక్ష ఫలితాలు నెలల తరబడి విడుదల చేయకపోవడంతో పరీక్ష నిర్వహణలో సరైన ప్రణాళిక లేక పరీక్షల విభాగం పరిపాలన లోపం కారణంగా పేద బడుగు బలహీన విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరైంది కాదన్నారు. నంద్యాల జిల్లాలో ఆర్.యూ అనుభంధ డిగ్రీ మరియు బీఈడి కళాశాలలు 50కి పైగా ఉన్నాయని,ఆర్‌యూ పరిపాలన సరిగ్గా లేక విద్యార్థులలో అసంతృప్తి పెరిగిందని, సర్టిఫికెట్ కొరకు విద్యార్థులను పదేపదే తిప్పుతున్నారని దీంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కావున నంద్యాలలో పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వార డిమాండ్ చేశారు. యూనివర్శిటిలో కేవలం అయిదు మంది మాత్రమే రెగ్యులర్ ప్రోఫెసర్లు ఉండడం సిగ్గు చేటని తక్షణమే కాళీగా పోష్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు కావలసిన కోర్సులు లేక ఇతర జిల్లాలకు వెళుతున్నారని, కావున కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని వారు డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**– వాడి వేడిగా సర్వసభ్య సమావేశం**


**పాములపాడు (రూరల్), మే 9, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సరోజిని వర్జీనియా, ఎంపీడిఓ చంద్రశేఖర్‌లు కోరారు. శుక్రవారం ఎంపీడిఓ కార్యాలయం నందు ఎంపీపీ సరోజిని వర్జీనియా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు. గత మూడు నెలల ప్రగతి నివేధికను అధికారులు చదివి వినిపించారు. వ్యవసాయశాఖలో రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని ఎఈఓ మద్దిలేటి తెలిపారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏపీఎం ఉమామహేశ్వరీ మాట్లాడుతూ పొదుపు మహిళలు స్వయం ఉపాధి కొరకు రుణాలు తీసుకొని అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఏపీఓ అలివేలుమంగమ్మ మాట్లాడుతూ హార్టికల్చర్ కింద వివిధ పండ్ల తోటల పెంపకానికి రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణి చేయడం, వాటి పరిరక్షణ కోసం మూడు సంవత ్సరాలు నగదు చెల్లించడం జరుగుతుందన్నారు. ఉపాధి పనుల్లో 40శాతం టార్గెట్ రీచ్ అయినట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ ఏఈ అబ్దుల్ హాబిబ్ మాట్లాడుతూ పాములపాడు మండలంలో భానుముక్కల గ్రామ సమీపంలో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే సోలార్ ప్లాంట్లటు ఏర్పాటు చేసేందుకు ప్రతిప్రాదనలు పంపామని తెలిపారు. తద్వారా సబ్ స్టేషన్లకు విద్యుత్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి ప్రజలు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈపథకం ఎస్సీలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పాములపాడు ఎస్సీ కాలనీలో, ఇస్కాల గ్రామంలో విద్యుత్‌స్థంబాల కొరత ఉందని ఏఈ దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఐసిడిఎస్ అదనపు సిడిపిఓ మంగవలి మాట్లాడుతూ మండలంలో 51 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాల ద్వారా గర్భిణిలకు, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలల్లో పౌష్టికాహార పంపిణిలో అవకతవకలు ఉంటే తమ దృష్టికి తేవాలని ప్రజాప్రతినిధులకు తెలిపారు. కిశోర్ వికాసం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఎస్‌కే, ఏఎన్ఎం కమిటీ దా ్వరా కిశోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తహాశీల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ కొత్తరేషన్‌కార్డులకు ఈనెల చివరిలో ధరఖాస్తుచేసుకోవాలన్నారు. రేషన్‌కార్డుల్లో తొలగింపు, కొత్తగా యాడ్ చేసుకునేవారికి అవకాశం ఉందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తమదృష్టికి తేవాలన్నారు. ఎంపీడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసిలు పాల్గొన్నారు.



## కౌలు కార్డు జారీలో పారదర్శకత వహించండి

**కోవెలకుంట్ల, మే 9,ప్రభాతవార్త**

కౌలు రైతులకు జారీ చేయు కౌలుకార్డులు పాదర్శకతతో జారీ చేయలని ఎఓ నిరంజన్ చెప్పారు. శుక్రవారముస్థానిక తహశీలుదారు కార్యాలయంలో యంఅర్ఓ ప్రవీన్‌కుమారరెడ్డి అద్యక్షతన విఅర్ఓలతోసమీక్ష సమావేశము నిర్వహించారు.ఇందులో ఎఓ మాట్లాడుతూ మండలంలో కౌలు రైతులకు పంపిణీ చేస్తున్న కార్డు విషయంలో ప్రభుత్వనిబందనలమేరకు యజమాణి, ,కౌలురైతుల అకౌంటు ,యజమాని పాస్‌బుక్కు జిరాక్స్ ,అదారు కార్డుమరియు కౌలు రౌతు అదారుకార్డు బ్యాంకు అకౌంటు,పోటోతోసంప్రదించిన వారికి నిజనిర్దారణ చేసుకునినిబందనల మేరకు కౌలుకార్డుల జారీ వంతము చేయాలనిప్పారు.రౌతలందరు సంబంది విఅర్ఓను సంప్రదించి కౌలుకార్డు పొందవలసిందిగా తెలియ చేశార.



## మూడు నెలలుగా రేషన్ బియ్యాన్ని కాకులు ఎత్తుకెళ్లుతున్నాయా

**సంజామల(కోవెలకుంట్ల)మే 9,ప్రభాతవార్త**

పేదలకు కోసం నాటి అన్న యన్‌టిఆర్ నుండి నేటి చంద్రన్న వరకు రేషన్ బియ్యాన్ని పేదలకు అందిస్తున్నారు. ఇటీవల కొంత కాలం బియ్యాన్ని ఏకంగ ఉచతంగా సరఫరా కూడా చేస్తుంటే ఇక్కడ అ బియ్యాన్ని పేదలకు అందకుండా అక్రమబియ్య వ్యాపారులనే కాకులు ఎత్తుకెళ్లుతున్నాయి. సంజామల మండలంలోని సి.కొత్తపేట గ్రామంలో పేదలకు అందాల్సిన బియ్యం అందజేయడము లేదని పేదలు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న బుర్రా బాలస్వామి,బాబు, చెన్నమ్మ అనే పేద వారికి మూడు నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వలేందటు వారు వాపోతున్నారు.ప్రతి నెల బియ్యం కోసం యండియు అపరేటర్, డీలరు వద్దకు వెల్లి బియ్యం వేయమని అడిగతే వెయ్యడము లేదంటున్నారని వాపోయారు. ఇలా మూడు నెలల నుండి మాకు వేయ్యకుండా వాటిని కాకులు ఎత్తుకెళ్లుతున్నాయా అంటు వారు ప్రశ్నిస్తున్నారు.వ్యవసాయ కూలీలమెన మాకు జిల్లా కలెక్టరు న్యాయం చేసి రేషన్ బియ్యాన్ని ఇప్పించాలని వారు కోరుతున్నారు.



# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**– జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్**

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**



ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ చాంబర్‌లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవతర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఇఓ సునిత, డిఇసి మెంబర్స్ రామన్, క్రిష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 12నుంచి 20వతేదీవరకు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు నిర్వహిస్తామన్నారు. జనరల్ విభాగంలో 10,192 మంది, వోకేషనల్ 587తో కలిపి మొత్తంగా 10,779మంది విద్యార్థులు, ద్వితీయసంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వోకేషనల్ లో 366 మొత్తంగా 3,325మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల–19, ఎపి మోడల్‌స్కూల్స్–2,ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు–19) నిర్వహిస్తున్నామన్నారు. వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశ, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్లు ఏర్పాటుచేయాలని వైద్యసిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండ బస్సులు నడపాలని ఆర్‌టిసి అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత, సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుబందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. పరీక్ష పూర్తి అయిన తర్వాత పరీక్షాపత్రాలను ఎప్పటికప్పుడు పంపేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు.

# గోవిందపల్లెలో విషాదం

**– ఈతబెండ్లు ఊడి నీటిలో మునిగి ఊపిరాడక యువకుడి మృతి**

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**



ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామంలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకొట్టేందుకు బావిలోనికి దిగిన షేక్‌బాబుజాన్(22) నడుమునకు కట్టుకున్న ఈత బెండ్లు ఊడిపోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక మృతిచెందారు. ఇటీవల గోవిందపల్లె గ్రామంలో నూతనంగా శివాలయాన్ని నిర్మించారు. శివాలయం ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన అనేక మంది బంధువులు వేడుకలను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి గోవిందపల్లెకు చేరుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన షేక్‌కాదర్‌వలి, హసీనా వారి కుటుంబసభ్యులతో కలిసి గోవిందపల్లెకు వచ్చారు. వీరి ఏకైక కుమారుడు షేక్‌బాబుజాన్ తన స్నేహితులతో కలిసి సరదాగా శివాలయం ప్రక్కన ఉన్న కోనేరులోనికి ఈత కొట్టేందుకు దిగాడు, ఒక్కసారిగా నీటిలో మునిగిపోవడంతో యువకుడు మృతిచెందారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మురళి నాయక్ త్యాగం దేశం ఎప్పటికీ మర్చిపోదు...

**ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**




**చిప్పగిరి, మే, 09, ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యంతో తలపడుతూ వీరమరణం పొందిన మన రాయలసీమ వాసి తెలుగు జవాన్ మురళి నాయక్ త్యాగం దేశం ఎప్పటికీ మర్చిపోదని వైకాపా ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ మరణించిన వీర జవాన్ మురళి నాయక్ కు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. భారతదేశ భద్రత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తూ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు....

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**– ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్**



**ఆలూరు రూరల్, మే 9, ప్రభాతవార్త**

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన ఆస్పరి, హోళగుంద మండలాలకు చెందిన చిన్నఅంజని, వడ్లనాగేశ్వరమ్మలకు రూ.1,68,444 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరునారాయణ, జనసేన ఐటి కో ఆర్డినేటర్ రంజిత్, టిడిపి నాయకులు అశోక్, నరసప్ప, సతీష్, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు



**బనగానపల్లె, మే 9, ప్రభాతవార్తః** జగద్గురు వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రథమ పీఠం నేలమఠంలో 332వ ఆరాధన గురుపూజోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు వీరబ్రహ్మేంద్రస్వామికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలు షోడోచాకుంభహారాలతో వేదాంత సహిత మహానివేదన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచారి స్వామి, చైతన్యఆచారస్వామి ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ ఆరాధన సందర్భంగా మూడు రోజులు మూడు పూటల భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆరాధన కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆలూరు ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన మద్దిలేటిస్వామి



**ఆలూరు రూరల్, మే 9, ప్రభాతవార్త**

ఆలూరు ఎంపిడిగా మద్దిలేటిస్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మద్దికెర ఎంపిడిఓ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓగా ఉన్న మద్దిలేటిస్వామి పదోన్నతిపై ఎంపిడిఓగా నియామకమయ్యారు. ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేసి సంక్షేమపథకాలు సక్రమంగా అందేలా చూస్తామన్నారు. త్రాగునీటిసమస్యపై దృష్టి సారిస్తామ న్నారు. అనంతరం టిడిపి వీరభద్రగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## మంత్రి బిసిని మర్యాదపూర్వకంగా కలిసిన కోడుమూరు ఎంఎల్ఏ, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**

తాడేపల్లిలోని రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌళికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డిని శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గులదస్తగిరి, డిసిసిబి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మంత్రికి వారు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అభివృద్ధికి సంబంధించి పలుఅంశాలపై మంత్రి వారితో చర్చించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం



**కల్లూరు, మే 9, ప్రభాతవార్తః**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాదవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి వినతిపత్రాలు స్వీకరించారు. ఈసందర్భంగా పలు సమస్యలను అయా శాఖలకు పంపించి త్వరగతిన పరిష్కారిస్తానని ప్రజలకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు.

## ప్రైవేటు బస్సు ఢీ రెండు ఎద్దులు మృతి

**ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు**

**ఎమ్మిగనూర్ రూరల్ మే 9 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామం లో ప్రైవేట్ బస్సు ఢీ రెండు ఎద్దుల మృతి ఒక వ్యక్తికి తీవ్ర గాయాల అయినా సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఆంజనేయులు తెల్లవారుజామున వ్యవసాయ పనుల కోసం ఎద్దుల బండి పై బయలుదేరాడు ఊరు చివరన ఒక ప్రైవేటు బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే రెండు ఎద్దులు మృతి చెందగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎద్దుల విలువ దాదాపు 1,50,000 రూపాయలు ఉంటుందని చెలిపారు. పరిసర ప్రాంతాల్లో ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. గ్రామంలో నిన్న బాలుడు, ఈరోజు రెండు ఎద్దులు మృతి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

## మైనరలు వాహనాలు నడిపితే జరిమానా తప్పదు

**– యాక్సిడెంట్ జరిగితే బైకు యజమానే ముద్దాయి**
**– ట్రాఫిక్ ఏఎస్ఐ సత్యనారాయణ**



**ఆదోనిలీగల్, మే09, ప్రభాతవార్త;** బైకులను కనీసం 18 సంవత్సరాలు నిండిన వారే నడపాల్సిన అవసరం ఉందని మైనర్‌లు నడిపితే జరిమానా తప్పదని ట్రాఫిక్ ఏఎస్ఐ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం మైనర్లు బైకులు నడిపితే జరిమానా తప్పదని, ఒకవేళ యాక్సిడెంట్ చేస్తే బైకు యజమాని ముద్దాయిగా నిర్ణయిస్తారన్నారు.. అంతేగాకుండా కోర్టు మైనర్‌ను కర్నూలుకు తరలించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు ప్రాణం దేవుడిచ్చిన వరమని, దానిని ఉన్నన్నాళ్లు జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారే బైక్ నడపడానికి అర్హులన్నరు. అనవసరంగా సమస్యలు కొని తెచ్చుకోరాదని ఏఎస్ఐ సూచించారు.

## వేసవిలో గర్భిణిలు జాగ్రత్తగా ఉండాలి



**అవుకు, మే 9, ప్రభాతవార్తః** అవుకు గ్రామంలోని గవర్నమెంటు అసుపత్రి నందు కార్యక్రమంలో వేసవి నందు గర్భిణి మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని డాక్టర్ అభినయ్ కళ్యాణ్ సూచించారు. శుక్రవారం అవుకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్భిణి స్త్రీలకు ఈసీజన్‌లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా డి హైడ్రేషన్ ఇతర ఆరోగ్యసమస్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గర్భిణి స్త్రీలు తమ ఆరోగ్యంతో పుట్టబోయే బిడ్డ ఎదుగుదలపై కూడ శ్రద్ధ వహించాలని ఈకార్యక్రమంలో తెలిపారు. ఇందులో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## నేడు ఆరు గంటల పాటు విద్యుత్ అంతరాయం

కర్నూలు హాస్పిటల్, మే 9, ప్రభాతవార్తః నేడు మండలంలో అరు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ అబ్దుల్ అబీద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు రెండవ శనివారం కావడంతో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరు సహకరించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై కార్యాచరణ ప్రణాళిక



**రుద్రవరం, మే 9, ప్రభాతవార్త**

ఖరీఫ్ ప్రకృతి వ్యవసాయంపై కార్యాచరణలో భాగంగా శుక్రవారం గ్రామసభలు ఏర్పాటుచేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయం విధానాల ద్వారా కలిగే లాభాలను వివరించారు. తక్కువ ఖర్చుతో అధికదిగుబడులను ఎలా సాధించవచ్చునో తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం విధానాలలో నవధాన్యాలు సాగు పిఎండిఎస్ 25 నుంచి 30రకాల విత్తనాలను ఒక ఎకరా పొలంలో 13కిలోలు వేయడం ద్వారా భూసారం పెరిగి భూమి సారవంతం అవుతుంది. 40రోజుల్లో కలియదున్నితే ప్రధాన పంటకు కావాల్సిన పోషకాలు అందుతాయి. ఈవిధంగా చేయడం వల్ల రసాయనమందులు వాడకుండ రైతులు తక్కువ ఖర్చుతో అధికదిగుబడులు సాధించవచ్చు. రైతుల ఆహార ఉత్పత్తులు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలియజేవారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ, గ్రామపెద్దలు, రైతులు, మహిళాసంఘాల సభ్యులు, ప్రకృతివ్యవసాయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపానేత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ గంగుల



**రుద్రవరం, మే 9, ప్రభాతవార్త**

రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామ వైకాపా నాయకులు సగిలిపెద్దనర్సిరెడ్డి కుమారుడు సగిలినరసింహారెడ్డి అప్పుల బాధ తాళలేక ఈనెల 19న ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి మందలూరులోని ఆయన ఇంటికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధంవీరరాఘవరెడ్డి, మందలూరు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన కుటుంబాలకు సాధికారత

## హ్యుందాయ్ ఐ యోనిక్ ఫారెస్టు ఆగ్రో పారెస్ట్రీ

**ఆత్మకూరు, మే09, ప్రభాతవార్త:**

గ్రామాలలో భూసార పరిరక్షణకు వనములను పెంపకాన్ని ప్రోత్సహించడానికి, అణగారిన కుటుంబాలకు సాధికారత కల్పించడానికి ప్రాజెక్టు 2వ దశను ప్రారంభించిందని ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అపిసర్ సురేష్‌కుమార్, హ్యుందాయ్ ఐ యోనిక్ ఫారెస్టు ఆగ్రో పారెస్ట్రీ ట్రస్టీ గోపాలకృష్ణన్, ఎన్‌జిఓ వైస్ ప్రసిడెంట్ ధనుంజయలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డైమండ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హ్యుందాయ్ ఐయోనిక్ పారెస్టు పర్యావరణ పరిరక్షణ సమాజ సాధికారత పట్ల మా నిబద్దతకు నిదర్శనం, భూసార పరిరక్షణ కార్యకలపాలను జీవనోపాధి మద్ధతుతో అనుసందానించడం ద్వారా గిరిజన అణగారిన కుటుంబాలు స్వాలంబన సాధించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పర్యావరణ అనుకూల పురోగతి, అర్ధవంతమైన మార్పును కొనసాగిస్తున్నాము హ్యుందా యెక్క మానవత్వానికి పురోగతి అనే ప్రపంచ లక్ష్యంను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రైతులకు సమాజానికి క్రమం తప్పకుండా మొక్కలను దానం చేయడం చెట్ల పెంపకం అంతర్భాగంగా ఉన్న జల వనరులను పునరుద్ధరించడం చేసిందన్నారు. జిల్లాలోని చెంచులక్ష్మిగూడెం, నరపురెడ్డికుంట, బైర్లూటి, నాగలూటి గ్రామాలలో విస్తరించి ఉన్న చెంచు కుటుంబాల జీవనోపాధి మెరుగు పరిచి బోరు బావులు, బిందు సేద్యం, ఉద్యావనతోటల దీర్ఘకాలిక ఆదాయ ఉత్పత్తి కోసం 250 ఎకరాల భూమిని అభి వృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు గిరిజనులు, ఐటిడిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ గోల్‌మాల్

**- నలుగురు సంతానం అయితే ముగ్గురికే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్**

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల విసికాలనీకి చెందిన షేక్‌జమాల్‌బీ, షేక్‌చిన్నగపూర్‌బాషకు నలుగురుసంతానం కాగా అందులో ముగ్గురు కుమార్తెలు, ఒక కుమార్తె ఉంది. షేక్‌జమాల్‌బీ చనిపోవడంతో ప్యామిలీ మెంబరు సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా అందులో పెద్దకొడుకైన షేక్‌కాదర్‌బాష పేరులేకుండ ముగ్గురు మాత్రమే సంతానం అంటూ ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. మిగిలిన వారు ఇతను వారసుడు కాదు ఇతనికి ఆస్తి చెందదు అంటూ వచ్చినటువంటి విషయంపై బాధితుడు నంద్యాల విసికాలనీకి చెందిన విఆర్‌ఓను అడుగగా సరైన సమాధానం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు న్యాయం జరుగకపోతే చట్టపరంగా ముందుకు వెళ్తానని బాధితుడు తెలిపారు.

